01ATP08F.qxd:01ATP08F.qxd 09/07/26 11:21 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 09 జూలై 2026 పేజీలు : 04


# తుంగభద్రకు పెరుగుతున్న ఇన్‌ఫ్లో



- హెచ్ఎల్ఎసి, ఎల్ఎల్సి రైతుల్లో చిగురిస్తున్న ఆశలు
- డ్యాం పై భాగంలో భారీ వర్షాలు

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పై భాగంలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రాయలసీమలోని హెచ్ఎల్సి, ఎల్ఎల్సి ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అనంతపురం జిల్లాలోని హెచ్ఎల్సి ఆయకట్టు రైతులు, కర్నూలు జిల్లాలోని ఎల్ఎల్సి ఆయకట్టు రైతులు తుంగభద్ర జలాల కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, విత్తనమే సరిగా వేసుకోని పరిస్థితి ఉండటం, విత్తనం వేసుకున్నా పంట సరిగా మొలకెత్తలేక పోవడంతో వర్షంపై ఆధార పడ్డ రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో జలాశయాల్లోకి కూడా నీరు రాకపోవడంతో గత కొద్ది కాలంగా ఆందోళనలో ఉన్న రైతులు, నీటి పారుదల శాఖ అధికారులకు తాజాగా తుంగభద్ర జలాశయం పై భాగంలో కురుస్తున్న వర్షాలు వారిలో సంతోషాన్ని కలిగిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో మొన్నటి వరకు 105.788 టీఎంసీలకుగాను కేవలం 9.టీఎంసీల నీరు మాత్రమే ఉండేది. గత కొద్ది రోజులుగా తుంగభద్ర జలాశయం లోకి ఇన్‌ఫ్లో పెరుగుతూ రావడంతో బుధవారం నాటికి 11.217 టీఎంసీల నీరు నిల్వ ఉంది. బుధవారం నాటి టిబి డ్యాంలోకి వచ్చిన ఇన్‌ఫ్లోను పరిశీలిస్తే 24,009 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఇదే వర్షాలు కొనసాగితే తుంగభద్ర జలాశయంలోకి నీరు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, రైతులు ఆశిస్తున్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి రోజు 52,423 క్యూ సెక్కుల నీరు డ్యాంలోకి వస్తుంటే 61,145 క్యూసెక్కుల నీరు బయటికి వదిలారు. గత ఏడాది ఇదే రోజుకు టీబి డ్యాంలో 75.934 టీఎంసీల నీరు నిల్వ ఉండేది. దీనిని బట్టి గత ఏడాది వర్షాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గత పదేళ్ల టీబీ డ్యాం నీటి లెక్కలను పరిశీలిస్తే గత పదేళ్లలో సగటున ఈ రోజుకు 27.749 టీఎంసీల నీరు ఉండేదని లెక్కలు చెబుతున్నాయి. దీనిని బట్టి గత ఏడాదితో పోల్చినా గత పదేళ్ల నీటి లెక్కలను పరిశీలించిన ఈ ఏడాది టిబి డ్యాంలో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. అయితే గత వారం రోజులుగా తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం కనిపిస్తోంది. జలాశయం పై భాగంలో తీర్థహల్లి, శివమొగ్గ, తదితర ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల నదులు ప్రవహిస్తున్నాయి. శివమొగ్గ పట్టణం వద్ద ఉన్న తుంగ నది ప్రవాహం దాదాపు బుధవారం నాటికి 40 వేల క్యూ సెక్కులకు చేరుకుందని తెలుస్తోంది. తుంగ, భద్ర నదుల నుంచి నీరు ఎక్కువగా వస్తుండటంతో హెచ్ఎల్సి, ఎల్ఎల్సి రైతుల ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో నీరు పెరిగితే అనంతపురం జిల్లాలోని మంచి నీటి పథకాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, మంచి నీటి పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వవచ్చని అధికారులు ఆలోచిస్తున్నారు. ఇదే సమయంలో ఖరీఫ్ సీజన్‌లో అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సరైన వర్షాలు రాకపోవడంతో విత్తనం వేసుకున్న రైతులు ఒక విధంగా ఇబ్బంది పడుతుంటే విత్తనం వేయని రైతులు మరో రకంగా ఇబ్బంది పడుతున్నారు. అనంతపురం జిల్లాలో జూన్ నెలలో సగటున 61.2మి.మీ. వర్షం పడాల్సి ఉండగా, 68.4 మి.మీ వర్షం పడింది. అన్ని మండలాల్లో జూన్ నెలలో విస్తారంగా పడక పోవడం వల్ల ఎక్కువ మంది రైతులు వర్షాభావ పరిస్థితి వల్ల ఇబ్బంది పడుతున్నారు. జులై నెలలో ఇప్పటి వరకు సగటున 9.9 మి.మీ వర్షం పడాల్సి ఉండగా, ఒక మి.మీ వర్షం మాత్రమే పడి, 89.7 మి.మీ వర్షం తక్కువగా పడినట్లు నమోదైంది. అనంతపురం జిల్లాలోని 32 మండలాల్లో కేవలం 10 మండలాల్లో మాత్రమే ఒక మోస్తరు వర్షం పడినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఎక్కువ మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్నినో ప్రభావం వల్ల జూన్ నెలలో ఉష్ణోగ్రతలు పూర్తిగా మారిపోయి ఎండా కాలం ఉన్నట్లు పరిస్థితులు తలదించాయి. జూన్ నెలలో ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వర్షం సరిగా రాలేదని చెప్పవచ్చు. జులై నెలలో అప్పుడప్పుడు మేఘాలు పలకరించినా గాలి వేగం ఎక్కువగా ఉండటం వల్ల వర్షాల జాడే కనిపించడం లేదు. ఏ గ్రామంలో చూసినా రైతులు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువు కాటకాలు వచ్చినప్పుడు గతంలో పాలక ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా కింద నష్ట పరిహారం యిచ్చి రైతులను ఆదుకునేది. ఆ దిశలో కూటమి ప్రభుత్వం ముందస్తుగా తగిన చర్యలు తీసుకునేందుకు గట్టి ప్రయత్నం చేయాలి. ఆ దిశలో అధికారులకు, వివిధ, సంబంధిత అధికారులకు, పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ప్రత్యేకమైన ఆదేశాలు యిచ్చి యుద్ధ ప్రాతిపదికన అమలుకు శ్రీకారం చుట్టాలని రైతులు ఆశిస్తున్నారు.

# గాలి పెట్టుకొంది..
# మొలక మీసం తిప్పలేకపోతోంది

- వాన చుక్క లేక పంట వాడు పడుతోంది
- పొలం చూడ బుద్ధి కావటం లేదు
- పల్లెల్లో కరెంట్.. కటకట

అనంతపురం, జూలై 8, (ప్రభాత వార్త బ్యూరో)

***ఎలినినో ప్రభావం పల్లెల్లో ఇప్పుడు అక్షరాలా కనిపిస్తోంది. టీవీల్లో, పేపర్లో ఎలినినో అదిగో ఇదిగో అంటుంటే ఏమో అనుకున్నాము ఇప్పుడు వానలే పడకపోవడం తో పొలాలు చూస్తే బాధేస్తుందని , పొలం వైపే వెళ్లడం లేదని రైతులు బాధ తో చెబుతున్నారు. సరిగా భూమి పదును కాకపోయినా అదును దాటి పోతోంది అని, విత్తనం వేసాక కొద్ది పాటి వర్షం వస్తే అవే మొలక ఎత్తుతాయని విత్తనం వేసి ఇప్పుడు ఇబ్బంది పడాల్సి వస్తోంది అని,భూముల్లో పంట సరిగా మొలక ఎత్తలేదని, మొలక ఎత్తింది కూడా వాడు పడుతోంది అని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాను..***



ప్రభాతవార్త ప్రతినిధి మంగళవారం యాడికి మండలంలోని యాడికి, రాయలచెరువు,వి. కొట్టాల పల్లె,వేములపాడు లలో పర్యటించి పంట పొలాలు చూడడంతో పాటు కొందరు రైతులతో ముచ్చటించడం జరిగింది. రైతులు ఎక్కడ చూసినా నిరాశ నిస్సహాలతో ఉన్నారు. ఆ గ్రామాల్లో పత్తి పంట ఎక్కువగా వేశారు. గత మూడు నాలుగు ఏళ్లగా పత్తి పంట దిగుబడిలో గాని, ఒక రకమైన గిట్టుబాటు ధరలు వస్తుండడంతో వేరుశనగ పంటను దాదాపు పూర్తిగా తగ్గించి పత్తి పంట వైపు అడుగు వేశారు. ఒకప్పుడు పెద్ద వడుగురు మండలంలో రైతులు పత్తి ఎక్కువగా వేసేవారు ఇప్పుడు పెద్ద ఒడుగూరు తో పాటు యాడికి, , తాడపత్రి రూరల్ తదితర మండలాల్లో రైతులు పత్తి సాగు వైపు ఎక్కువగా ముగ్గు చూపుతున్నారు . ఈ నేపథ్యంలో యాడికి మండలం లో పంటల పరిస్థితిని పరిశీలిస్తే పంటలు సరిగా మొలకెత్తడం లేదు. మొలకెత్తినవి వాడిపోవడం, ఎండిపోవడం జరుగుతోంది.. జులై, ఆగస్టు నెలలో సరైన వర్షాలు రావని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఏడాది పత్తి పంట పండుతుందా లేదా అన్నది వాళ్లలో అనుమానం వెంటాడుతోంది. సరిగా మొలకవేత్తని చోట మళ్లీ పత్తి విత్తనాలు పెట్టేందుకు కొందరు రైతులు ప్రయత్నం చేస్తున్నారు. కొందరు రైతులు సరిగా మొలకెత్తని ప్రాంతాలను చెడగొట్టి వేరే పంట వేసుకుని ఆలోచనలో ఉన్నారు. పంట నష్టపోతే ఈ ఏడాది అయినా ఇన్ సబ్సిడీ, బీమా కింద నర్స పరిహారం ఇస్తుందా అని ఆశించే రైతులు కూడా ఉన్నారు.. యాడికి మండలంలోని వి. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులను ముచ్చటించగా



**రాచమల్ల లావణ్య** అను మహిళా రైతు మాట్లాడుతూ మాకు ఉన్న భూమిలో ఎక్కువ భాగం పత్తి పంట వేశాం. విత్తనం వేసినప్పటినుంచి వర్షాలే రాలేదు. అందరు రైతులు విత్తనాలకు ,ఎరువులకు ఎక్కువగా ఖర్చు పెట్టారు. చిన్నపాటి వాన కూడా రాకపోవడంతో పసి పంట సరిగా లేదని అందరూ చెబుతున్నారని, అందుకు చేను మొహమే చూడలేదని, చేను చూస్తే బాధేస్తాదని అక్కడికి వెళ్లడం లేదని ఆమె ఆవేదనతో చెప్పారు.



దస్తగిరి

**దస్తగిరి** అనే మరో రైతు మాట్లాడుతూ చేనులో పంటలు చూస్తే కడుపు తరుక్కుపోతుంది ఇచ్చిన వేసినప్పుడు నుంచి దోన్లు పారే వర్షం కూడా రాలేదు. బండలు తరిసినట్లు చుట్టూ చూపుగా రెండు, మూడుసార్లు అయినా మొలకెత్తిన పత్తి మొక్కలు బతుకుతాయి అంటే ఆకాశంలో మేఘాలు రావడం గగనం అయిపోయిందన్నారు.

**కొమ్మ ప్రసాద్ రెడ్డి** అను మరో రైతు మాట్లాడుతూ గాలి పెట్టుకుంది. భూమి మీద వర్షం చుక్క రావడం లేదు. గత కొన్ని రోజులుగా విపరీతంగా గాలి ఉండడం వల్ల ఒకటి రెండుసార్లు మేఘాలు వచ్చినా నిలబడడం లేదు. దీంతో భారీ వర్షాలు వస్తాయి అనుకుంటే తుంపరే వస్తుడంతో భూమిని నమ్ముకున్న రైతుల్లో నిరాశ నిస్రుహలు నెలకొన్నాయి నెలకొన్నాయి. గాలి ఎక్కువగా ఉండటం వల్ల బోరుబావుల కింద విద్యుత్ సరఫరా సరిగా అందించలేక ట్రాన్స్కొ సిబ్బంది అవస్తలు పడుతుంటే రాత్రి వేళల్లో నీళ్ల కట్టుకునేందుకు రైతులు పరిస్థితి వర్ణనాతీతం అని ఆయన అన్నారు.

**ద్వారకనాథరెడ్డి** అను రైతు మాట్లాడుతూ కొన్నేళ్లుగా పత్తి పంట లాభదాయకంగా ఉండడంతో మా ఊర్లో వేరుశనగె తగ్గించి వేశారు. ఇతర పంటలతో పోలిస్తే పత్తి పంట కొంత గిట్టుబాటు ఉండద్దు ఎక్కడ చూసినా రైతులు పత్తి పంట వేయటం కనిపిస్తుంది.



ద్వారకనాథరెడ్డి

అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో మా పంటలు పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు . అమరేశ్వర రెడ్డి అనే రైతు మాట్లాడుతూ నాకున్న భూమిలో ఎక్కువగా పత్తి పంట వేశానని, పత్తి సరిగా మొలకెత్తకపోవడం, మొలక వచ్చింది కూడా వాడిపోవడం చూస్తుంటే కనీసం మూడు ఎకరాలైన పత్తి చెడగొట్టి కొర్ర పంట వేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.. ఈ విధంగా ఏ రైతును కదిలించిన తమ పంటలు సరిగా లేవని, పెట్టుబడులు కూడా వస్తాయా రావా ? తీవ్ర వర్షాబావ పరిస్థితి లు ఏర్పడితే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదుకుంటాయా లేవా అని రైతులు చర్చ జరుగుతోంది. అదే సమయంలో యాడికి మండల కేంద్రంలో కొందరు వ్యాపారస్తులతో మాట్లాడితే గాలి పెట్టుకుందని, రైతులు కొనుగోళ్లకు రావడం లేదని , తద్వారా వ్యాపారాలు సరిగా జరగడం లేదని అభిప్రాయపడ్డారు.

# పెన్నహోబిళం అమ్మవారి ఆలయంలో చోరీ..!

- -ప్రధాన ద్వారం గుండా లోపలికెళ్లి హుండీలో నగదు ఎత్తుకెళ్లిన దొంగలు
- -అమ్మవారికి అలంకరించిన నగలు తొలగించి గిల్టువని తెలియగా పడేసిన వైనం
- -చోరీ ఆనవాళ్లు లభించకుండా సీసీ కెమెరాలు, డీవీఆర్ సైతం తీసుకెళ్లిన దొంగలు
- -పోలీసులకు పిర్యాదు చేసిన ఈవో, క్లూస్ టీం తనిఖీలు, వేలిముద్రల సేకరణ





అమ్మవారికి అలంకరించిన నగలను తొలగించిన దృశ్యం

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయానికి ఉప ఆలయమైన ఉద్భవలక్ష్మి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయ ప్రధాన ఇనుప ద్వారానికి వేసిన తాళాలను బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు హుండీ పగులగొట్టి అందులోని నగదును అపహరించారు. అమ్మవారికి అలంకరించిన ఆభరణాలన్నిటినీ తొలగించి అవి గిల్టు నగలని తెలియడంతో ఆలయంలోనే వదిలేసి తమ ఆనవాళ్లు ఎవరికీ లభించకుండా సీసీ కెమెరాలు, డీవీఆర్, మానిటర్‌ను ధ్వంసంచేసి ఎత్తుకెళ్లారు. చోరీ జరిగిన విషయం ఉదయం బయటపడటంతో ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు పోలీసులకు పిర్యాదు చేయగా వారు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సంఛలనం రేకెత్తించిన చోరీ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే...

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో కొండపైన లక్షినరసింహస్వామి, కొండ కిందివైపున ఉద్భవలక్ష్మి ఆలయం ఉంది. ప్రధాన ఆలయంలోపాటు ఇక్కడ కూడా నిత్య పూజలు ఇతరత్రా కైంకర్యాలు కొనసాగుతాయి. బుధవారం ఉదయం 5 గంటల సమయంలో ఆలయ అర్చకుడు మయూరం బాలాజీ అమ్మవారికి అభిషేకం, అలంకరణ నిర్వహించడానికి ఆలయం తలపులు తెరవడానికి వెళ్లగా ఇనుప గ్రిల్ వాకిలి తాళం పగులగొట్టి ఉండగా గమనించి లోపలికెళ్లి చూడగా హుండీ తెరిచి ఉండటం, అమ్మవారికి అలంకరించిన నగలు తొలగించి ఉండటం, సీసీ కెమెరాలు, డీవీఆర్ సైతం కనిపించకపోవడంతో ఆలయ ఈవో సాకే రమేష్‌బాబుకు సమాచారం అందించారు. దీంతో ఆలయ ఈవో విషయాన్ని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఈక్రమంలో వారు ఆలయ అర్చకులు ఏ.ఎన్.ద్వారకనాథాచార్యులతోపాటు ఉద్భవలక్ష్మి ఆలయాన్ని



ఆలయంలో పరిశీలిస్తున్న పోలీసులు

సందర్శించి చోరీ విషయమై పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో ఏఎస్ఐ పాల్ సిబ్బందితో పాటు ఆలయానికి చేరుకొని పరిశీలించిన వివరాలు సేకరించి క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు ఇతర ఆధారాలు సేకరించారు. కాగా ఉద్భవలక్ష్మి ఆలయంలో జరిగిన చోరీ ఉరవకొండ ప్రాంతంతోపాటు జిల్లాలోనే

మిగతా 4లో..

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత నేత వైఎస్ఆర్

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత
- పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన పార్టీ శ్రేణులు



కేక్ కట్ చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



అన్నదానంలో పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం సిటీ, జులై 8 ప్రభాతవార్త**

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత నేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలో కేక్ కటింగ్‌లతోపాటు పలు సేవా కార్యక్రమాలను వైసిపి నేతలు పెద్ద ఎత్తున నిర్వహించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ భోయ గిరిజమ్మలతోపాటు పార్టీ నేతలతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా జడ్పి ప్రాంగణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బిసి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సి.రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పార్టీ నేతలతో కలిసి రోగులకు వారి సహాయకులకు అన్నదానాన్ని నిర్వహించారు. అదే విధంగా వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లను నేతలతో కలిసి పంపిణీ చేశారు. అదే విధంగా తపోవనం సర్కిల్‌లో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను పార్టీ నేతలతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి కట్ చేశారు. అదే విధంగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని స్పందన ఫౌండేషన్‌లో బుద్ధి మాంధ్య పిల్లలకు అన్నదానాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి భౌతికంగా ప్రజల మధ్య లేకున్నా ఆయన అందించిన పథకాలు నేటికీ ప్రజల మదిలో నిలిచాయన్నారు. జల యజ్ఞ ప్రధాతగా ఆయన చేపట్టిన ప్రాజెక్టుల వల్ల కరువుకు నిలయమైన అనంతలో కృష్ణ జలాలు పారుతూ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్నాయని కొని యాడారు. అదే విధంగా కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అందిస్తే అదే స్ఫూర్తితో తన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే అందించి తండ్రికి తగ్గ తనయుడుగా నిలిచారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చూపిన బాటలో పయనిస్తామని, పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వైఎస్ఆర్‌సిపి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమంలో పలువురు నేతలు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పది శాతం పెరగనున్న మెస్ ఛార్జీలు..!

- సంక్షేమ శాఖల మంత్రుల సమీక్షలో సీఎం నిర్ణయం హార్షం వ్యక్తం చేస్తున్న వార్డెన్లు - మెనూ కూడా మార్పు జరిగే అవకాశం

**అనంతపురం న్యూటౌన్, జూలై 8 ప్రభాతవార్త**

మెస్ ఛార్జీలు పెంపు కోసం ఎదురు చూస్తున్న వార్డెన్లకు ప్రభుత్వము గుడ్ న్యూస్ చెప్పింది. సంక్షేమ శాఖ మంత్రులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించి ప్రస్తుతమున్న మెస్ చార్జీలలో పది శాతం మెస్ ఛార్జీలు పెంచడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మీడియాకు వెల్లడించారు.

అనంతపురం జిల్లాలో ఎస్సీ 55, ఎస్టీ 5, బీసీ 65 , వికలాంగులు 2, మైనార్టీ 2 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో మూడో తరగతి నుండి డిగ్రీ ఆపై వరకు వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. ప్రభుత్వము మెస్ ఛార్జీలు మూడో తరగతి నుండి ఆరో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.1150, ఏడో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.1400, ఇంటర్ ఆపై చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.1600 లను చెల్లిస్తున్నట్లు 2023 ఫిబ్రవరి 20న గత ప్రభుత్వము జీవో నెంబర్ 8ను విడుదల చేసింది. అప్పుడు మెనూ కూడా కొంతవరకు మార్పు చేయడం జరిగింది. అయినా కూడా ఆ ధరలకు... మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసం ఉంది. అప్పటినుండి కూడా వార్డెన్ల సంఘాల జిల్లా, రాష్ట్ర నాయకులు మెనూ కు, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని పలుమార్లు జిల్లా కలెక్టర్లు, ఆయా సంక్షేమ శాఖ జిల్లా అధికారులకు, రాష్ట్ర ఉన్నతాధికారులకు, సంక్షేమ శాఖ మంత్రులకు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లను కలిసి పలుమార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదు. ప్రస్తుత నూతన నూతన విద్యా సంవత్సరం గత నెల 12 నుండి ప్రారంభమైంది. ఇప్పటివరకు పాతమెస్ ఛార్జీలతోనే వార్డెన్లు విద్యార్థులకు టిఫిన్, భోజనం, స్నాక్స్ అందిస్తున్నారు. మెస్ ఛార్జీలు విషయం ఇప్పట్లో పెంచే పరిస్థితిలో ప్రభుత్వం లేదని నిరుత్సాహం ఉండిపోయారు.

అయితే తాజాగా సంక్షేమ శాఖ మంత్రులతో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మెస్ ఛార్జీలు విషయం ప్రస్తుతానికి రావడంతో హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ కు పది శాతం మెస్ ఛార్జీలు పెంచడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి మీడియాకు తెలిపారు. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని, ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో సొంత ఇంటి వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపిన మంత్రి సవిత. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని, ప్రభుత్వ హాస్టల్స్ లో సొంత ఇంటి వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన జీవో కూడా త్వరలో విడుదల కానుంది. అలాగే కొంతవరకు మెనూ కూడా మార్పు జరిగే అవకాశం ఉంది. ఈ విషయం తెలుసుకున్న ఆయా సంక్షేమ శాఖ వార్డెన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం లో ఉన్న మెస్ ఛార్జీలు కంటే తాజాగా కూటమి ప్రభుత్వం పది శాతం పెంచుతుండడం తమకు ఉపశమనం కలిగిస్తుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## సస్పెన్షన్ ఉత్తర్వులు అందుకున్న హెచ్ఎం

హిందూపురం జూలై 08 ప్రభాతవార్త



హెచ్,ఎంకు సస్పెన్షన్ ఉత్తర్వులు అందజేస్తున్న ఎంఈఓ గున్నప్ప

హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం దేవరాజు బుధవారం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప నుండి సస్పెన్షన్ ఉత్తర్వులు అందుకున్నారు. పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న చిన్నారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు దేవరాజు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో చిన్నారి విషయాన్ని తల్లిదండ్రులకు తెలుపడంతో తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్ మంగళవారం విచారణ చేపట్టి నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్పకు అందజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయుడు దేవరాజును సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జారీ అయిన ఉత్తర్వుల కాపీలను మండల విద్యాశాఖ అధికారి గంగప్ప హెచ్,ఎం దేవరాజుకు అందజేశారు.

## కళ్యాణదుర్గంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

- వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి
- ఐదు మండలాల నుంచి భారీగా తరలివచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ, వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జూలై 8 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణంలోని వైఎస్ఆర్ పార్క్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ సీఈసీ సభ్యుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు తదితరులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, 104 గ్రామీణ ఆరోగ్య సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలు, సంక్షేమ తత్వాన్ని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన చూపిన ప్రజాసేవ మార్గంలో నడవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**నల్ల చొక్కా తోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మద్యం బెల్ట్ షాపుల నిర్వహణలో పేద ప్రజల నుండి అధిక ధరలు వసూలు చేస్తూ పేదల ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీసే పరిస్థితులను నిరసిస్తూ బెల్టు షాపులను తొలగించేదాకా నల్ల చొక్కా తోని నిరసన వ్యక్తం చేస్తామని చేసిన ప్రకటన నేపథ్యంలో చర్చనీయాంశమైం ది. నల్ల చొక్కాతో అధికార పార్టీ మద్యం విధానంపై నిరసనతో నిర్వహించినట్లుగా పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు.

## ఏపి ఎమ్మార్పీఎస్ ర్యాలీని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

కంబదూరు, జూలై 8, ప్రభాతవార్త



ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజవర్గ అధ్యక్షుడు డాబా రమేష్

కళ్యాణదుర్గం పట్టణంలో ఈ నెల 6వ తేదీన ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సువర్ణ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఏపీ ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు ములకనూరు డాబా రమేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, మేధావులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హక్కుల సాధన, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఏపి ఎమ్మార్పీఎస్ చేపడుతున్న ఉద్యమాలకు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా అందరూ అండగా నిలవాలని కోరారు. మాదిగల ఐక్యతే సమాజ అభ్యున్నతికి బాట వేస్తుందని, ఉద్యమ లక్ష్యాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని డాబా రమేష్ పిలుపునిచ్చారు.

## ఘనంగా వై యస్ఆర్ జయంతి వేడుకలు



వైయస్సార్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

బ్రహ్మసముద్రం, జులై 8 ప్రభాతవార్త

బ్రహ్మసమ్ముద్ర మండల కేంద్రంనందు జననేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి అ్నన తరం కేక్ కట్ చేసి జోహార్ వై యస్ ఆర్. వై యస్ ఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వై యస్ రాజశేఖర్ రెడ్డిముఖ్యమంత్రి గా ఉన్న సమయం నందు రాష్ట్రానికి ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమం గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి. కన్వీనర్ పాలబండ్ల చంద్ర శేఖర్. సీనియర్ నాయకుడు ఘంగాదర. పలువురు మాజీ సర్పంచులు. ఎంపి టి సిలు. మండల నాయ కులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేష్

హిందూపురం టౌన్ జూలై 08 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలో రాబోయే వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగాలని హిందూపురం అదనపు ఎస్పీ కేపీ మహేష్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయంలో అదనపు ఎస్పీ మహేష్, ఆర్డీవో ఆనంద్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హిందూపురం తహసిల్దార్ వెంకటేష్, ఒకటవ పట్టణ సిఐ రాజగోపాల్ నాయుడు, వివిధ శాఖల అధికారులు గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని గణపతి విగ్రహాలు సిగ్నల్స్కు తగలకుండా ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు నిర్వాహకులు అందరూ సహకరించాలని అధికారులు కోరారు. ఈ సమావేశంలో హిందూ నాయకులు నల్లపేట ఆదర్శ కుమార్, రమేష్ రెడ్డి, రాయల్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి చిరునామా వైఎస్ఆర్



కేక్ కట్ చేస్తున్న దీపిక

హిందూపురం టౌన్ జూలై 08 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమానికి చిరునామా అని హిందూపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక, వేణురెడ్డిలు అన్నారు. బుధవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా పట్టణంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా





నిర్వహించారు. ఈ మేరకు హిందూపురం పట్టణంలోని పరిగి బస్టాండ్ లో ఉన్న వైఎస్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు నివాళి అర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దీపికా వేణులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని అందులో ప్రధానమైనవి ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రియంబర్స్మెంట్, తదితర పథకాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైయస్సార్ నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. అదే బాటలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రజల మధ్య ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ భర్త నాగరాజు, బాలాజీ మనోహర్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సవరమా దేవి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

బ్రహ్మసముద్రం జూలై 8 ప్రభాతవార్త



నీలాస్వామి ఫైల్ ఫోటో

మండలం పరిధిలోని గుండి గాని పల్లి గ్రామంలో పురాతనమైన సవరమ్మ దేవాలయం శిథిలా వ్యవస్థలో ఉన్న దేవాలయంను పునర్ నిర్మాణం కొరకు ఆలయ కమిటీ సభ్యులు కలిసికట్టుగా నిర్ణయం తీసుకోగా కురువ సంఘం రాష్ట్ర డైరెక్టర్ నీల స్వామి తన వంతు మొదటి సాయంగా రూ 5555 సవరమ్మ దేవి ఆలయ నిర్మాణానికి సాయం అందించారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

బెలుగుప్ప జూలై 8 ప్రభాత వార్త



మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి 77జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కేక్ కట్ చేసి జోహార్ వైయస్ ఆర్. వైఎస్ఆర్ అమర్. హై అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రాష్ట్రానికీ ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమం గూర్చి కొనియాడారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీనియర్ నాయకులు మచ్చన్న శ్రీనివాసులు శివలింగ త్రిలోక నాథ రెడ్డి తిమ్మారెడ్డి పాతన్న కర్ణాకర్ రామాంజనేయులు. రామిరెడ్డి ఎంపీటీసీలు. మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పై పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన ఆర్డీవో



అధికారులకు సూచనలు ఇస్తున్న ఆర్డీవో వసంత బాబు

కంబదూరు, జూలై 8, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు బుధవారం కంబదూరు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలు 229, 230, 231తో పాటు ఒంటారెడ్డిపల్లి పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలీకరణ పనులను పరిశీలించి, వాటిని మరింత వేగవంతంగా పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో సేకరించి డిజిటలీకరణ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బూత్ స్థాయి ప్రతినిధులు కూడా బూత్ స్థాయి అధికారులకు సహకరించి, ఓటర్ల నుంచి ఫారాలను సేకరించి అందజేయడం ద్వారా పనుల పురోగతి మెరుగుపడేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఆర్డీవోవెంటతహాశీల్దార్ బాలకిషన్ రెవెన్యూసిబ్బంది ఉన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

- ముదిగల్లులో దాహార్తికి చెక్!
- ప్రభుత్వ నిధులతో రెండు బోర్లు.. ఒకదాంట్లో ఒక అంగుళం, మరో దాంట్లో రెండున్నర అంగుళాల నీరు
- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ చర్యలు



తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ నిధులతో బోరు తవ్విస్తున్న దృశ్యం



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూలై 8 ప్రభాతవార్త:

ముదిగల్లు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి ప్రభుత్వ నిధులతో రెండు బోర్లు వేయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ ఆధ్వర్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన బోర్ల తవ్వకాలు చేపట్టారు. తవ్విన రెండు బోర్లలో ఒకదానిలో సుమారు ఒక అంగుళం, మరో బోర్‌లో రెండున్నర అంగుళాల మేర నీరు లభించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్యతో మహిళలు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చేపట్టిన ఈ చర్యలు గ్రామ ప్రజలకు ఎంతో ఊరటనిచ్చాయి. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వేగంగా చర్యలు తీసుకుని బోర్ల పనులు పూర్తి చేసిన మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవతో పాటు సంబంధిత అధికారులను అభినందించారు.

## మంగళగిరిలో రామ్ తుళ్లూరిని కలిసిన గోరంట్ల సంతోష్

గోరంట్ల, జూలై 8 ప్రభాతవార్త



రాష్ట్ర నేతను కలిసిన సంతోష్

గోరంట్ల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు సంతోష్‌కుమార్ బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తుల్లూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతంలో జన సైనికులు కీలకపాత్ర వహించాలని ఇందులో మండల అధ్యక్షులు ప్రధాన భూమిక వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తుళ్లూరి గోరంట్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు సంతోష్‌కుమార్‌కు సూచించినట్లు తెలిపారు.

## మానెంపల్లిలో భూమి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

లేపాక్షి, జూలై 8 ప్రభాతవార్త



పట్టాదారుపాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే భూమి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం బుధవారం లేపాక్షి మండల పరిధిలోని మానెంపల్లి గ్రామంలో జరిగింది. గ్రామంలోని పలువురు రైతులకు కొత్తగా రూపొందించిన భూమి హక్కు పత్రాలు, పాసు పుస్తకాలను తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహామూర్తిల చేతల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియ ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతుల భూములకు పూర్తి భద్రత చేకూరుతుందని పేర్కొన్నారు. రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా భూమి కొలతలు, సరిహద్దులు పక్కాగా నిర్ధారణ అవుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారుతిప్రసాద్, సిరివరం కిష్టప్ప, నాయకులు నారాయణప్ప, రామచంద్ర, గంగాధరప్ప, స్థానిక రెవిన్యూ సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృతంగానే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు

- పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం
- పెండింగ్ బకాయిలు, పీఆర్సీ, డీఏ, నగదు రహిత వైద్యం అమలుపై ఆందోళన - సంఘ అభివృద్ధికి రూ.10,116 విరాళం అందజేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు భగవాన్ దాస్

కళ్యాణదుర్గం, జూలై 8 ప్రభాతవార్త:

విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా పెన్షనర్లకు సంబంధించిన ఒక్క ప్రధాన ఆర్థిక సమస్యను కూడా పరిష్కరించ లేకపోయిందని కళ్యాణదుర్గం విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కళ్యాణదుర్గంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సంఘ అధ్యక్షుడు జి. మల్లికార్జున అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘఅధ్యక్షుడు జి. మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ, పెరుగుతున్నధరల కారణంగా పెన్షనర్ల కొనుగోలు శక్తి రోజురోజుకూ తగ్గిపోతోందని, వృద్ధాప్యంతో పాటు ఆరోగ్య సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఆశించిన ఆర్థిక భరోసా అందడంలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికీ కొత్తపీఆర్సీని నియమించక పోవడంతో పాటు మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించలేదని, వయోపరిమితి ఆధారంగా అందించాల్సిన అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధ రించలేదని విమర్శించారు. అలాగే ధరల సూచికకు అనుగుణంగా విడుదల చేయాల్సిన నాలుగు డీఏ బకాయిలను కూడా ప్రకటించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్థిక ప్రయోజనాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం. భగవాన్ దాస్ సంఘానికి రూ.10,116 విరాళంగా అందజేశారు. ఆయన సేవాభావాన్ని సంఘ నాయకులు అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. సభ్యులు ఆయనను ఆదర్శంగా తీసుకుని సంఘ బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘానికి చెందిన పలువురు విశ్రాంత ఉద్యోగులు, సభ్యులు పాల్గొని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని నిర్ణయించారు.

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ...

- జేజేఎల్ కింద శరవేగంతో రూ.6 కోట్లతో ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్ నిర్మాణం - హావళిగి పరిసర ప్రాంతాల ప్రజలకు పరిష్కారం కానున్న తాగునీటి సమస్య



జల్‌జీవన్ మిషన్ కింద రూ.6 కోట్ల వ్యయంతో జరుగుతున్న ఇన్‌ఫిల్ట్రేషన్ బావి నిర్మాణ పనులు (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో బొమ్మనహాల్ మండలం బొల్లన్నగుడ్డం వద్దనున్న హాగరి నదిలో జల్‌జీవన్ మిషన్ కింద 6 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్ నిర్మాణ పనులు శర వేగంగా కొనసాగుతున్నాయి. వివిధ గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం 11 కోట్ల రూపాయలతో పనులు జరుగుతుండగా కొత్త ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్ ఏర్పాటు ద్వారా విడపనకల్లు మండలం హావళిగి సీపీడబ్ల్యూ స్కీమ్ పరిధిలోని నాలుగు ఇతర నివాస ప్రాంతాలకు తాగునీటి సమస్య పరిష్కారం కానుంది. ఇప్పటికే హావళిగి గ్రామంవద్ద పైప్‌లైన్ ప్రారంభంకాగా ఆ పైప్‌లైన్‌కు పాత ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్‌కు అనుసంధానించి ప్రస్తుతం కొత్త ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్ ఏర్పాటు చేస్తున్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈ పనులు శరవేగంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## అందుబాటులో ఉన్న సమాచారంతో ఈఎఫ్‌లను బీఎల్‌వోలకు అందించండి

- ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వకపోతే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు ఉండవు- అపోహలు వద్దు..అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు తొలగించడం జరుగదు - విలేఖరుల సమావేశంలో డీఆర్వో, జిల్లా సహాయ ఎన్నికల అధికారి ఎ.మలోల



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో ఎ.మలోల. చిత్రంలో నియోజకవర్గ ఈఆర్‌వో వి.మల్లికార్జునరెడ్డి ఇతర అధికారులు

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

ఓటర్లు 2002 సమాచారం అందుబాటులో లేకపోయినా తమవద్ద ఉన్న సమాచారంతో ఎన్యుమరేషన్ ఫారం పూరించి ఫోటోను జతచేత తప్పకుండా బీఎల్‌వోలకు అందజేయాలని ఎన్యుమరేషన్ ఫారం అందించని వారి పేర్లు ఈనెల 21న ప్రచురించే ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ లిస్టులో ఉండవని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో), జిల్లా సహాయ ఎన్నికల అధికారి ఎ.మలోల తెలిపారు. ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.మల్లికార్జునరెడ్డి, స్థానిక అధికారులతో కలిసి మాట్లాడారు. డీఆర్‌వో ఎ.మలోల మాట్లాడుతూ 2002 ఓటరు జాబితాకు సంబంధించిన సమాచారం తమవద్ద ఉంటే ఈఎఫ్‌లో పొందుపర్చాలని లేనివారు తండ్రి లేదా తాతల వివరాలు నమోదు చేయవచ్చని ఈ వివరాలు కచ్చితంగా ఉండాలన్న నిబంధన లేదన్నారు. తమవద్ద ఉన్న సమాచారంతో ఈఎఫ్‌లను పూరించి పాస్‌పోర్టు సైజు ఫోటోను జతచేసి ఆలస్యం లేకుండా ఒకటి రెండు రోజుల్లో బీఎల్‌వోలకు అందిస్తే వాటిని వారు డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అనంతపురం అర్బన్ తరువాత ఉరవకొండ నియోజకవర్గంలోనే సర్-2026 సర్వే శాతం తక్కువగా ఉండటంతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. ఇందులో భాగంగానే అనంతపురం అర్బన్‌కు జాయింట్ కలెక్టర్‌ను, ఉరవకొండకు తనను నోడల్ అధికారులుగా నియమించారన్నారు. దీంతో తక్కువ డిజిటలైజేషన్ శాతం ఉన్న పీఎస్‌కు అదనపు సిబ్బందిని కేటాయించి ప్రక్రియను వేగవంతం చేస్తున్నామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని 260 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 2,26,187 మంది ఓటర్లు ఉండగా 2,23,143 మందికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించడం జరిగిందన్నారు. ఇందులో 1,45,788 మంది ఓటర్ల వివరాలను బుధవారం ఉదయం 10 గంటల సమయానికి బీఎల్‌వో యాప్‌లో డిజిటలైజేషన్ చేయడం జరిగిందన్నారు. 80శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయిన పీఎస్‌లతో బీఎల్‌ఏలతో సమావేశాలు నిర్వహించి నూటికి నూరుశాతం పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందించిన వారి పేర్లను డ్రాఫ్ట్ లిస్టులో పొందుపర్చిన తరువాత ఏవైనా వివరాలు లేకుంటే ఈఆర్‌వో నోటీసు జారీ చేసి మళ్లీ అవసరమైన వివరాలు తెప్పించుకుంటారన్నారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను తమవద్దే పెట్టుకోకుండా ఉన్న సమాచారంతో పూరించి వెంటనే బీఎల్‌వోలకు అంచాలని, ఇందుకు రాజకీయ పార్టీల బీఎల్‌ఏలు సహకారం అందించాలని డీఆర్‌వో ఎ.మలోల సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ శైలజ, తహశీల్దార్ అరుణ, ఎంపీడీవో రవిప్రసాద్, సీడీపీవో శ్రీదేవి, ఎంఈవో ఈశ్వరప్ప, హౌసింగ్ ఏఈ అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ సర్వసభ సమావేశం

సచిలయ ఉద్యోగస్తులు పై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ మండల నాయకులు





సర్వసభ్య సమావేశం దృశ్యం

బెళుగుప్ప జూలై 8ప్రభాతవార్త

బెళుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం బుధవారం సర్వసభ సమావేశంలో అధ్యక్షుడు ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ మండల లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రెండు సంవత్సరాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు. టీడీపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాట లేక పనిచేసే ఉద్యోగులు సచివాలయాలలో వారు సరైన వేలలో రాక రైతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు నుంచి ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను ప్రజలు ముందుకు తీసుకొనివెళ్లాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ సునీల్, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కేయూ యూజీ, న్యాయ విద్యా పరీక్షల ఫలితాలను విడుదల చేసిన ఉపకులపతి

అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ డిసెంబర్-2025లో నిర్వహించిన యూజీ ఐదవ సెమిస్టర్ (రెగ్యులర్ సప్లిమెంటరీ), జూన్-2026లో నిర్వహించిన యూజీ ఆరవ సెమిస్టర్ (లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్) పరీక్షలు, అలాగే మే-2026లో నిర్వహించిన 3 సంవత్సరాల ఎల్ఎల్‌బీ ఆరో సెమిస్టర్, 5 సంవత్సరాల బి.ఏ.ఎల్.ఎల్.బీ/బి.బి.ఏ.ఎల్.ఎల్.బీ పదవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం సాయంత్రం 4.00 గంటలకు తన కార్యాలయంలో విడుదల చేశారు. ఫలితాల విడుదల అనంతరం ఉపకులపతి యూజీ పరీక్షల గోప్య విభాగాన్ని సందర్శించి అక్కడి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, విధులకు ప్రాధాన్యతనిస్తూ అప్పగించిన బాధ్యతలను సమయపాలనతో, నిబద్ధతతో నిర్వహించాలని, కార్యాలయ పనివేళల్లో వ్యక్తిగత పనులకు దూరంగా ఉండి విశ్వవిద్యాలయ ప్రతిష్ఠకు అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థులకు సకాలంలో, పారదర్శకంగా సేవలు అందించేందుకు ప్రతి ఉద్యోగి సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.ఈ.రమేష్ బాబు, డైరెక్టర్ ప్రొ.ఎం.వి. లక్ష్మయ్య, పరీక్షల నియంత్రణాధికారి కె.శ్రీరాము లు నాయక్, ఉప సంచాలకులు డా.సంధ్యారాణి, డా.మాధవి, ప్రజా సంబంధాల అధికారి డా.బి.సత్యనారాయణ, డిప్యూటీ రిజిస్ట్రార్ బి.ఉమా పతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.శంకర్, సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసులు, యూజీ మరియు పీజీ గోప్య విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. యూజీ ఐదవ, ఆరవ సెమి స్టర్ పరీక్షల ఫలితాలు 09-07-2026 నుండి అందుబాటులో ఉంటాయని వారు తెలియజేశారు.



పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ఉపకులపతి, తదితరులు

# ఎల్.ఆర్.జి. హై స్కూల్‌లో ఘనంగా హెడ్ బాయ్స్-హెడ్ గర్ల్స్ పట్టాభిషేకమం

అనంతపురం కల్చరల్, జులై 8 ప్రభాతవార్త

ఎల్.ఆర్.జి. హై స్కూల్‌లో నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులైన హెడ్ బాయ్స్-హెడ్ గర్ల్స్ పట్టాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సుబేదార్ ఇంద్ర బహదూర్ ఛత్రి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.శేషగిరి హాజరయ్యారు. వారు నూతన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి బాధ్యతలు స్వీకరింపజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణా లు, క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన ప్రవర్తన, సేవాభావం అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ బొంతు ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం, ఆత్మ విశ్వాసాన్ని అభివృద్ధి చేయడం, సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ముఖ్యమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ కొంకా శేఖర్ కార్యక్రమంలో పాల్గొని నూత నంగా ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు ఇతర విద్యా ర్థి నాయకులను అభినం దించి, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.




కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల యాజమాన్యం, ముఖ్య అతిథులు

# దళితుల మధ్య రాజకీయ చిచ్చు రగిలించడం తప్పు

## - ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూలై 8 ప్రభాతవార్త

దళితులను రాజకీయ చిచ్చులోకి లాగడం దుర్మార్గమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. బుధవారం నగరంలోని ఆర్‌బి అతిథి గృహంలో సాకే హరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో రాజకీయ దూమరం రేగుతోందని అందులోకి దళితులను లాక్కొని రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకోవడం సహించరానిదని సాకే హరి ధ్వజమెత్తారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మధ్య జరిగిన మాటలు యుద్ధంలోకి దళితులను బలి పశువులను చేయాలని చూడడం దారుణమన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో దళితులు అనేకమంది ఉన్నారని వారిని విభజించు పాలించే పద్ధతి ప్రవేశపెట్టి వర్గ కక్షలు లేపడం ఎంతవరకు సమంజసమన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సభ్య సమాజం తలదించుకునేలా వ్యక్తిగత దూషణలు బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై పోలీసులు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శుభమంచి శ్రీనివాసులు, ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపకులు కేపీ రాజు, బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్య దర్శి శిరిశాల అంజి జేఏసీ నాయకులు ఆదాం, శ్రీధర్, వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

# మరపురాని మహానేత డాక్టర్ వైయస్సార్!

## - ఘనంగా వైయస్సార్ 77వ జయంతి వేడుకలు - సేవా కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ శ్రేణులు

రాప్తాడు, జులై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జన హృదయ నేత అని వైసీపీ మండల వైసీపీ నాయకులు కొనియాడారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినా అందరి హృదయాల్లో బతికే ఉన్నారని తెలిపారు. బుధవారం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ సర్కిల్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. రాప్తాడు వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలు మేర కు మండల నాయకులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్య మంత్రి అయ్యాక పేదరికాన్ని పోగొట్టడానికి పేదలకు విద్యను చేరువ చేయడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో మండల వైఎ స్సార్సీ పి నా యకులు కార్య కర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా దివంగత నేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు జూలై 8 ప్రభాతవార్త

దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జన్మదిన వేడుకలు పి.యాలేరు గ్రామంలో వైసీపీ నాయకుడు యన్నం శరత్ చ ంద్రారెడ్డి,మాజీ సర ్పంచ్ ఆరోగ్యంరెడ్డి,అతికిరెడ్డి,మండల కన్వీనర్ బాల పోతన్న,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పి.యాలేరు గ్రామంలో గల డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైసీపీ నాయకులు శరత్‌రెడ్డి,రాకేష్‌రెడ్డి, అతికిరెడ్డి, అంతోనిరెడ్డి,విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు.

ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజలకు చేసిన సేవలు వేల కట్టలేనివని,పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఆరోగ్యశ్రీ,108,104 ,జలయజ ్ఞం,ఇందిరమ్మ ఇల్లు వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్క వైఎస్ఆర్ కార్యకర్త ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి పురస్కారించుకొని వైసీపీ నాయకుడు యన్నం శరత్ చంద్రారెడ్డి గ్రామంలో అన్న దానం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో వైసీపీ మండల నాయకులు చంద్రరెడ్డి, వాసుదేవా రెడ్డి,మాజీ సర్పంచ్ జయన్న, రాకేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమా ర్‌రెడ్డి,బోయ ఓబుళపతి, నాగ న్న, సర్దానప్ప, గోపా ల్,బోయ లక్ష్మినారాయణ, బోయ శ్రీనివాసు లు, గూలి కొం డారెడ్డి, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ నాయకులు

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్సార్

## -వైఎస్సార్ సంక్షేమ పాలనను మళ్లీ తీసుకరావాలి - వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తున్న జగనన్న

## -శింగనమల నియోజకవర్గం యువ నాయకుడు డా,, సాకే రుత్విక్

బుక్కరాయసముద్రం జూలై 8 ప్రభాతవార్త

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్సార్, ఆయన సంక్షేమ పాలనను మళ్లీ తీసుకరావాలి, వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తున్న జగనన్న నుమరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని శింగనమల నియోజకవర్గం యువ నాయకుడు డాక్టర్ సాకే రుత్విక్ అన్నారు .బుదవారం దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్టవద్ద నున్న డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్‌ను కట్‌చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పేరు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.పేదలు,రైతులు,విద్యార్థులు,మహిళల సంక్షేమంకోసం ఆయన అమలుచేసిన పథకాలు దేశానికే ఆదర్శమన్నారు.

ఆరోగ్యం,విద్య సాగునీటి రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పనిచేసిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని కొనియాడారు.ఆయన ఆశయాలను ఆదర్శింగా తీసుకున్న వైయస్ జగన్మోహ న్‌రెడ్డి ముందుకు తీసుకెత్తున్నారు.వైఎస్సార్ సంక్షేమపాలనను మరోసారి రాష్ట్రంలో తీసుకరావాలంటే వైఎస్ జగన్మోమన్‌రెడ్డిని తిరిగి ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సి న అవసరం ఉం దన్నారు.ప్రతి కార్యకర్త పార్టీబ లోపేతానికి కృషి చేసి ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు వైసీపీ మండలఅధ్యక్షులు గువ్వల శ్రీకాం త్‌రెడ్డి,జడ్పిటీసీ నీలం భాస్కర్,నాయకులు పూల నారాయ ణస్వామి,మాజీ సర్పంచులు రేకులకుంట నారా యణస్వామి,పార్వతి,ఉట్టి కాటమ య్య, శ్రీనివాసురెడ్డి,మాజీ జడ్పి టీసీ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,వరికూటి కాటమయ్య ,అంజి,మారుతి,నిమ్మల బాస్కర్,బుల్లే రాజ,చెరుకూరి ఆదినారా యణ,ఆది,రంగ, నాగరాజు,కుమ్మర సత్తి,వడ్డె సత్తి,నారా యణ ,దసరాబుల్లోడు తదితిరులు పాల్గొన్నారు.



వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సాకే రుత్విక్,నాయకులు

# బీసీల మహాధర్నాకు తరలిరండి

అనంతపురం కల్చరల్, జులై 8 ప్రభాతవార్త

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 10వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహించే బీసీల మహాధర్నా కార్యక్రమానికి జిల్లాలోని బీసీలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ధర్నాకు సంబంధించి స్థానిక పాతవూరులోని విశ్వకర్మ కళ్యాణ మండపంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ బాబు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు కల్పించాలని, సుప్రీంకోర్టు 50 శాతం సీలింగ్ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రద్దు చేయించాలని, రాజ్యాంగ సవరణ ద్వారా పెంచిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని షెడ్యూల్ 9లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాల న్నారు. కా ర్యక్రమంలో సీనియర్ నాయ కులు ఎస్.ఆర్ నాగభూష ణం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్, జిల్లా విద్యార్థి సం ఘం అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి టౌన్ ప్రెసిడెం ట్ భరత్ యాదవ్, స్వర్ణకార సంఘం కార్యదర్శి ముష్టూర్ శ్రీనివాస్ ఆచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు చంద్రమోళి ఆచారి, గురు, గౌతమ్, అశోక్, రఘు, నాగేంద్ర, కృష్ణ, శీన, ముఖేష్, సాయి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

# జులై 15న తల్లికి వందనం నిధులు విడుదల

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

తల్లికి వందనము పథకం 2026-27 సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము జూలై 15వ తేదీన నిధులు విడుదల చేయబోతోందని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి ఈ.రాజేశ్వరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న 3269 మంది విద్యార్థులు అర్హత కలిగిన ఎస్సీ విద్యార్థులు తప్పనిసరిగా విద్యార్థి పేరు మీద నూతన అకౌంట్ లేదా పోస్టల్ బ్యాంకు ఖాతా అకౌంట్ తెరవాలి. (పోస్టల్ శాఖ వారు ఖాతా తెరవడానికి పాన్ కార్డ్ మినహాయింపు ఇవ్వడం జరిగింది). ఈ సమాచారాన్ని సంబంధిత విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యాలు గమనించాలని సూచించారు.

# హత్య కేసు ఛేదింపు - నలుగురు నిందితుల అరెస్ట్

## పిడి బాకు, టూవీలర్ , 2 సెల్ ఫోన్లు స్వాధీనం

బుక్కరాయసముద్రం, జాలై 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసులు హత్య కేసును చాకచక్యంగా క్షేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి పిడి బాకు, టూవీలర్ , 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బీకేఎస్ మండలం, తీరిశ కొట్టాల వద్ద గల ఒక వెంచర్‌లో ఈనెల 4 న రాత్రి ధర్మవరంకు చెందిన ఎరుకుల నాగరాజు హత్యకు గురయ్యాడు. కమ్మర సురేష్ తన వద్ద ఉన్న బాకుతో నాగరాజు ఛాతీపై ఇష్టానుసారంగా పొడవడం, సాకే కార్తీక్ ఒక బండరాయిని ఎత్తి అతని ఎదపై వేయడంతో నాగరాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సాకే ఆంజనేయులు, సాకే కవిత వెంకటరమణలు పన్నిన ముందస్తు కుట్రలో భాగంగానే ఈ హత్య జరిగింది. నాగరాజు మరణంపై అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్టయిన

**నిందితుల వివరాలు :** సాకే ఆంజనేయులు, శాంతినగర్, ధర్మవరం టౌన్. సాకే కవిత టి.వి.టవర్, అనంతపురము టౌన్. కమ్మర సురేష్, కల్లూరు గ్రామం, గార్లదిన్నె మండలం. సాకే కార్తీక్, స్వస్థలం: నాగులగుడ్డం, సింగనమల మండలం.

ఒక పిడి బాకు (హత్యకు ఉపయోగించినది)

బజాజ్ దిగి 100 మోటార్ సైకిల్ (నెంబర్: తిశి21తీళీ0884)

2 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకున్నారు. హత్య జరిగిందిలా.

హతుడు నాగరాజుకు, కవితకు సుమారు 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే...రెండేళ్ల క్రితం కవిత తన మేనమామ కొడుకైన సాకే ఆంజనేయులుతో కలిసి వెళ్ళిపోయింది. ఈమె వెళ్ళిపోవడంలో కమ్మర సురేష్ ప్రమేయం కూడా ఉంది. అప్పటి నుండి నాగరాజు తన భార్య కవితపై, ఆంజనేయులు సురేష్‌లపై తీవ్ర కోపంతో ఉంటూ.. అప్పుడప్పుడు వారిని చంపేస్తానని అనేవాడు. నాగరాజు బ్రతికి ఉంటే తమకు ముప్పు ఉంటుందని భావించిన ఆంజనేయులు, కవిత, ఆంజనేయులు అన్న వెంకట రమణలు కలిసి అతన్ని ఎలాగైనా అంతమొందించాలని కుట్ర పన్నారు. ఈ విషయమై వారి స్నేహితులైన సురేష్, కార్తీక్‌లకు చెప్పి, తాము అన్ని విధాలా అండగా ఉంటామని నమ్మబలికి నాగరాజును చంపమని పురమా యించారు. పథకంలో భాగంగా, ఈనెల 4న రాత్రి సుమారు 10గంటల సమయంలో సురేష్, కార్తీక్‌లు కలిసి నాగరాజును మద్యం తాగుదామని పిలుచుకుని వెళ్లా రు. ముగ్గురూ కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో, సురేష్ తన వద్ద ఉన్న బాకుతో నాగరాజు ఎడమ ఛాతీపై పలుమార్లు పొడిచాడు. అనంతరం కార్తీక్ అక్కడే ఉన్న బండరాయిని ఎత్తి అతని ఎదపై వేయడంతో నాగరాజు అక్కడి కక్కడే మరణించాడు. జిల్లా ఎస్పీ జగదీష్ సూచనల మేరకు, అనంత పురము రూరల్ డీఎస్పీ శ్రీవాసులు ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బారాయుడు, ఎస్ఐలు ఆంజనేయులు, గోవిందు సిబ్బందితో కూడిన బృందం నిందితుల ఆచూకీపై ప్రత్యేక నిఘా ఉంచింది. ఈ క్రమంలో అందిన పక్కా సమాచారం మేరకు, బుధవారం ఉదయం 11 గంటలకు నిందితులను ఇస్కాన్ టెంపుల్ వద్ద అరెస్టు చేశారు. హత్య జరిగిన అతి తక్కువ కాలంలోనే చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసిన బుక్కరాయసముద్రం ఇన్స్పెక్టర్ సుబ్బారాయుడు, ఎస్ఐలు ఆంజనేయులు, గోవిందులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ,రూరల్ డీఎస్పీ అభినందించారు.



హత్య కేసు నిందితులతో పోలీసులు

# ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, జూలై 8 ప్రభాతవార్త

ఈనెల 4న అనంతపురం జిల్లా ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగింది. గతంలో జిల్లా అధ్యక్షులుగా పని చేస్తున్న బుక్కరా యసముద్రం ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఎస్.రామునాయక్‌కు తాజాగా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పదోన్నతి వచ్చింది. దీంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన గౌరవాధ్యక్షులుగా అనంతపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామునాయక్, నూతన జిల్లా అధ్యక్షులుగా కళ్యాణదుర్గం ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ సి.నాగరాజు, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా రాయదుర్గం ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ కె.రామాంజుల రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కళ్యాణదుర్గం ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ పి.సురాంజనేయులు, జిల్లా కోశాధికారిగా కూడేరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ కె.ఆదినారాయణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా అనంతపురం బాయ్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ నందమోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు అనంతపురం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పి. సునీత, అనంతపురం ఎస్సీ ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ డి.శారద, కళ్యాణదుర్గం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ డి.ఓబులమ్మ, అనంతపురం ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ కె.అనిత, అనంతపురం పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ వై. నాగలక్ష్మి, పెద్దవడుగూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఆర్. సంజీవరాయుడు, చుక్కలూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ టి.గురు ప్రసాద్. జాయింట్ సెక్రటరీలుగా నార్పల ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ ఎ.లక్ష్మి నారాయణమ్మ, అనంత పురం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పి. ప్రశాంతలక్ష్మి, గుంత కల్లు ఎస్సీ ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ వి.సుగు ణమ్మ, బ్రహ్మసముద్రం ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఎం. శ్రీనివా సులు, దిమ్మగుడి ఎస్సీ హాస్టల్ వార్డెన్ డి. నాగరా జు, అనంతపురం ప్రీ మెట్రి క్ బాయ్స్ హాస్టల్ వార్డెన్ కె.లక్ష్మినారాయణ, శెట్టూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ సి.ధనుంజయ, గౌరవ సలహాదారులుగా బి.బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..అనంతపురం జిల్లాలోని ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ అధికారుల హక్కులు, సంక్షేమం, శాఖాభివృద్ధి, పరస్పర సహకారం, సేవా కార్యక్రమాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే అధికారుల సమస్యల పరిష్కారం, వృత్తిపరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని పేర్కొన్నారు.



సి.నాగరాజు



సురాంజనేయులు

# ప్రజలకు భరోసా సంక్షేమానికి చిరునామ వైఎస్ఆర్

## - కొనియాడిన వైసీపీ నేతలు - వైఎస్ఆర్ విగ్రహాలకు క్షీరాభిషేకం పూలమాలలతో నివాళులు

పామిడి, జులై 08 ప్రభాతవార్త

ప్రజలకు భరోసా.. అభివృద్ధి సంక్షేమానికి చిరునామగా మారిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మహనుభావుడని వైసీపీ నేతలు కొనియాడారు. వైఎస్ఆర్ 77వ జయంతోత్సవాన్ని పురష్కరించకుని బుదవారం వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రూరల్ వైస్ కన్వీనర్ నీలూరు హరినాథ్‌రెడ్డి ఆద్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన ఆపార్టీ శ్రేణులు పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం జయంతోత్సవ కేక్‌ను కట్ చేశారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అర్హతే ప్రామాణికంగా సంతృప్త స్థాయిలో పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించారని వ్యవసాయానికి ఉచిత విధ్యుత్ సరఫరా చేస్తూ రూ.1100 కోట్ల విధ్యుత్ బకాయిలను రద్దు చేస్తూ ముఖ్యమంత్రిగా తొలి సంతకం చేసిన పాలకుడని ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఉన్నత విద్య చదివించిన విద్యాదాత ఆరోగ్యశ్రీ పథకంలో నిరుపేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణదాత వ్యవయాన్ని పండుగల మార్చిన రైతు భాందవుడు రూ.లక్ష కోట్లతో జలయజ్ఞం కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన మహానేత అన్నారు.

సంక్షేమ అభివృద్ధికి పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా మారిపోయి పరిపాలనలో మానవవత్వాన్ని జోడించి నవయుగానికి నాంది పలికిన వైఎస్ఆర్ కోట్లాది మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహనీయులు అని తెలిపారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూనే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తిం పును పొందారని ఆయన పాలన లో జరిగిన అభివృద్ధి అమలైన పథకాలు ప్రజల జీవితాల్లో వెలు గును నింపిం దన్నారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యంగా మారిందని ఇక వారి జిమ్మిక్కులు ఎంతోకాలం సాగవని ప్రజలు జగన్మో హన్‌రెడ్డి పక్షాన ఉన్నారని భవిష్యత్తు వైసీపీదే అని జోష్యం చెప్పారు. ఈకార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు

# వీసీని మర్యాద పూర్వకంగా కలిసిన విశ్రాంత ఆచార్యులు

అనంతపురం, జూలై 8 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్‌ను బుధవారం సాయంత్రం ఆయన ఛాంబర్‌లో ప్రముఖ విశ్రాంత ఆచార్యులు డా.రాచపాళెం చంద్ర శేఖరరెడ్డి (తెలుగు), ప్రొఫెసర్ లక్ష్మినరసింహారావు (గణితశాస్త్రం) మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాల యంలో ఇటీవల చేపట్టిన విద్యా, అభివృద్ధి కార్యక్రమాలు, భావి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో భాషా ప్రావీణ్యం, ప్రత్యేకించి తెలుగు భాషపై పట్టు పెంపొం దించడం, పఠనాసక్తిని అభివృద్ధి చేయడం, డిజిటల్ సాంకేతికత విద్యపై చూపుతున్న ప్రభావం వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. విశ్రాంత ఆచార్యులు చేసిన విలువైన సూచనలను ఉపకులపతి అభినందిస్తూ, విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, పఠన సంస్క ృతి మరియు విద్యా నాణ్యత పెంపునకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని తెలిపారు.



ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్.జ్యోతి కుమార్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం



ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్.జ్యోతి కుమార్‌తో మాట్లాడుతున్న రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి

# ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

అనంతపురం న్యూటౌన్, జూలై 8 ప్రభాతవార్త

నగరంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారము ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర చైర్మన్ డి.వి క్రిష్ణా యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థి నాయకులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్రంలో విద్యార్థుల, యువత, నిరుద్యోగ సమస్య మీద ప్రణాలిక బద్ధంగా రాజీలేనటువంటి పోరాటం చేస్తుందని తెలియచేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను వ్యక్త పరిచారు. అనంతరం నూతన ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర కమిటీని గౌరవ చైర్మన్ ప్రకటించారు. ఈ సమావేశానికి అనంతపురం జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా వలిపి. ఉత్తన్న, రాయలసీమ జిల్లాల కన్వీనర్‌గా అమర్ యాదవ్, ఉపాధ్యక్షులు ముక్తార్ భాష, సాయి కార్యదర్శి గా సతీష్, ప్రశాం త్, వెంకట్ గౌడ్, సుధాకర్ నాయక్,గంగ రాజు, రాజు, సిద్దు, నరసింహులు, గోపి, అనిల్ అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు

# ఓటర్ ఫారంలు ఇచ్చుటకు ఇదే చివరి అవకాశం

బుక్కరాయసముద్రం జూలై 8 ప్రభాతవార్త

బుక్కరాసముద్రం గ్రామ ఓటర్లకు చుట్టుపక్కల కాలనీల యందు నివసిస్తున్న ఓటర్లకు తమ ఓటరు ఫారంలను అందజేయడానికి చివరి అవకా శం ఈనెల 10 న బుక్కరాయసముద్రం పంచాయితీ కార్యాలయంవద్ద పెద్ద మ్మ గుడిదగ్గర ఓటర్ ఫారంలను ఇచ్చుటకు చివరి అవకాశం కల్పిం చబడినది. మండల తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 10 తేది శుక్రవారం ప్రత్యేక శిబిరం నిర్వహించబడును ఈ అవకాశాన్ని గ్రామ పంచాయితీ ప్రజలందరు వినియోగించుకోవాలన్నారు.130 నుంచి 149 పోలింగ్ బూతులకు సంబంది చిన బిఎల్‌ఓలు అందుబాటులో ఉండి ఓటర్ ఫారాలు స్వీకరిం చబడును.ప్రధాన పార్టీలైన టిడిపి,వైఎస్సా ర్,బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీల వారు ప్రజల్లో ఓటర్లు అవగాహన కల్పించాలన్నారు.వారితోపాటు వెలుగు పథకానికి చెందిన విఓ ఆనిమేటర్లు, అంగన్వాడి వర్కర్లు,ఆశా వర్కర్లు, తమ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు.



తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి ఫైల్‌ఫోటో

# ప్రత్యేక టెట్ నిర్ణయం అభినందనీయం

అనంతపురం న్యూటౌన్, జూలై 8 ప్రభాతవార్త

2011 ముందు నియమితులైన ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పిఆర్‌టియు ఏపీ హర్షిస్తోందని నాయకులు పేర్కొన ఆనరు. ఈ నిర్ణయం వేలాది మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూర్చనుంది. అయితే, ప్రత్యేక టెట్ నిర్వహణలో ఉపాధ్యాయుల బోధనా అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని వారు ప్రస్తుతం ..బోధిస్తున్న సబ్జెక్టులు, పాఠ్యాంశాలకు అనుగుణంగా సిలబస్‌ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే, ప్రత్యేక టెట్‌కు 50శాతం మార్కులను అర్హత మార్కులుగా నిర్ణయించాలని కోరారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్..!

## - అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి రూ.7.5 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం
## - సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత చిన్నారి కుమ్మరి లోకేష్ తల్లిదండ్రులకు అందించిన మంత్రి


సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు పత్రాన్ని మంత్రి పయ్యావుల కేశవ్


నీకు నేనున్నానంటూ చిన్నారి లోకేష్ తో సరదాగా మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేద కుటుంబానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఉరవకొండ పట్టణానికి చెందిన కుమ్మరి హనుమంతు, లత దంపతుల కుమారుడు 6 నెలల వయసుగల లోకేష్ అరుదైన ప్రణాపాయ వ్యాధితో ప్రైమరీ హిమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ (హెచ్ ఎల్‌హెచ్) బాధపడుతుండగా చిన్నారి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 7.5 లక్షల రూపాయలు ఆర్థ్ధిక సాయం అందజేశారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం బాధిత విద్యార్థి తల్లిదండ్రులలకు సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కును మంత్రి అందజేశారు. ఇటీవలి బాధిత చిన్నారి లోకేష్ తల్లిదండ్రులు ప్రజా దరా ్బర్‌లో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి చిన్నారి పరిస్థితిని వివరించి మా బిడ్డ ప్రాణాలు నిలబెట్టాలని విన్నవించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి సీఎంఆర్ ఎఫ్ ద్వారా తప్పకుండా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈక్రమం లోనే చిన్నారి వైద్యం విషయమై హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్ యాజమాన్యంకు ఫోన్‌చేసి మాట్లాడి చిన్నారికి ఎలాంటి ఆలస్యం లేకుండా వైద్యం అందించాలని కోరారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పయ్యా వుల కేశవ్ 7.5 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. కష్టకాలంలో వెంటనే స్పందించి తమ బిడ్డకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జె.సి


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిఅర్బన్, జూలై 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని గాంధీకట్ట నుంచి నంద్యాల రోడ్డుకు జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పరిశీలించారు. గతంలో ఉన్న మురుగు కాలువలో పైపులు ఏర్పాటు చేసి దాని మీద నూతనంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం కారణంగా ప్రజలకు నంద్యాల రోడ్డుకు కనెక్టింగ్ రోడ్డు ఏర్పడటంతో ప్రయాణ సమయం తగ్గనుంది. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట టిడిపి నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సహకారంతో ఆవులను గోశాలకు తరలింపు

## - సహకరించకపోతే శాఖాపరమైన చర్యలు - కమిషనర్ జశ్వంత్‌రావ్


గోవులను గోశాలకు తరలిస్తున్న అధికారులు, సిబ్బంది

అనంతపురం,జూలై 8 ప్రభాతవార్త

రోడ్లపై సంచరించే ఆవులను పోలీసుల సహకారంతో మంగళవారం రాత్రి నగరపాలక సంస్థ పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది గోశాలకు తరలించారు. ఆవుల యజమానులకు పలుమార్లు హెచ్చరికలు చేసినా పట్టించుకోలేదని, ఆవులు రోడ్లపై తిరగడం వల్ల ప్రమాదాలు, పారిశుద్ధ్యానికి ఇబ్బంది కలిగే విధంగా ఉందని కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు యజమానులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కొందరు యజమానులు ఆవుల తరలింపు ప్రక్రియను అడ్డుకొని ఈ నెల 22వ తేదీ వరకు గడువు కావాలని కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ ఇప్పటికే పలుమార్లు నోటీసులు, హెచ్చరికలు జారీ చేసినా, పట్టించుకోకుండా నిర్ల క్ష్యంగా ఉన్నారని, సత్వ రం వాటిని రోడ్డుపైకి రాకుం డా ఇల్లవద్దనే ఉంచుకోవాల ని లేనిచో గోశాలకు తరలి స్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్లు గోపాల్, విజయ్ కు మార్, ఆంజినేయులు, శివయ్యలతో పాటు మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మి కులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## - ఎలాంటి తప్పులు లేకుండా, ఖచ్చితత్వంతో డేటా ఎంట్రీ పూర్తి చేయాలి...
## - డిజిటల్ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్


ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

కదిరి, జూలై 08 ప్రభాతవార్త

పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కదిరికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల సంఖ్య 83 నుండి 86 వరకు గల ఎస్ఐఆర్ నమోదు ఫారాలను కంప్యూటరీకరిస్తున్న తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ మాట్లాడుతూ..ఎన్నికల విభాగానికి సంబంధించిన ఈ డిజిటలైజేషన్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి చిన్నపాటి పొరపాట్లకు తావుండకూడదని స్పష్టం చేశారు. కంప్యూటర్లలో డేటాను నమోదు చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా, ఖచ్చితత్వంతో వ్యవహరించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన కాలపరిమితి లోగా, పూర్తి నాణ్యతతో ఈ ప్రక్రియను ముగించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ డిజిటలైజేషన్ పనులను సంబంధిత ఉన్నతాధికారులు నిరంతరం క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, సిబ్బందికి తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికల విధుల్లో ఎక్కడైనా, ఎవరిదైనా అలసత్వం లేదా నిర్లక్ష్యం కనిపిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్, తహసిల్దార్ రెడ్డి శేఖర్, స్థానిక ఎంపీడీఓతో పాటు ఎన్నికల విభాగపు సూపర్‌వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సచివా ల య ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూమిలోని విత్తనం యొక్క రక్షణ సీడ్ బాల్స్ తయారీ విధానం

## సీట్ బాల్స్ వల్ల ఎల్లినో ప్రభావాన్ని ఎదుర్కోవచ్చు


సీడ్ బాల్స్ తయారీ నీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాజీ మంత్రి డిఏఓ లు

కొత్తచెరువు జులై 8 ప్రభాతవార్త.

తక్కువ వర్షంతో ఆరోగ్యంగా వృద్ధి చెందేందుకు ప్రకృతి వ్యవసాయంలో సీట్ బాల్స్ తయారీ ఎంతో ప్రయోజనమని జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య పేర్కొన్నారు కొత్తచెరువు మండలం బైరాపురంలో భూమిలో వేసిన విత్తనం తక్కువ వర్షంతో ఆరోగ్యంగా వృద్ధి చెందేందుకు ప్రకృతి వ్యవసాయంతో సీడ్ బాల్స్ తయారీ విధానం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి , మరియు మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కృష్ణయ్య హాజరైనారు. తక్కువ వర్షపాతం నమోదు సమయంలో ముందస్తుగా భూమిలో విత్తనం విత్తుకొనుటకు ఈ సీడ్ బాల్స్ పద్ధతిలో విత్తుకుంటే తదుపరి తేలికపాటి వర్షం పడిన విత్తిన విత్తనం ఆరోగ్యంగా మొలకెత్తుతుందని ఈ తయారీలో వాడే జీవామృతం విత్తనశుద్ధి మందుగా మరియు ఘనజీవామృతం ఎరువుగా విత్తనానికి సంరక్షిస్తుందని తెలియజేసినారు. ప్రతి రైతు ఈ పద్ధతి ద్వారా ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనవచ్చునని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధి కారి ఎస్ సతీష్ బాబు, తహ సిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో నటరాజ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది సాకప్ప, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# దానిమ్మ రైతుకు దుమ్ము కష్టం.. తీరని నష్టం


దుమ్ముతో నిండిన దానిమ్మ చెట్లు

డి.హిరెహాళ్ జులై 8 ప్రభాతవార్త

దానిమ్మ రైతు నష్టాలతో పీకలలోతు కోరుకుపోయి అష్ట కష్టాలు పడుతుంటే ఇది చాలదన్నట్టు దానిమ్మ చెట్లపై దుమ్ము కమ్ముకోవడంతో దానిమ్మ దిగుబడి మరింత దిగజారి నష్టం సంభవిస్తోంది. సాంప్రదాయ పంటలతో విసిగి వేసారిన అన్నదాతలు కొందరు సొంతంగ దానిమ్మ తోటల పెంపకం చేపట్టగ, మరికొందరు రైతులు ప్రభుత్వం ప్రోత్సాహంతో పండ్లతోటల పెంపకం పై దృష్టి సారించి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దానిమ్మ మొక్కలు పంపిణీ చేసి రైతులను ప్రోత్సహిస్తోంది. దానిమ్మ తోటల పెంపకంతో అధిక దిగబ డులు సాధించి లాభాల గడించి గతంలో పంటల పెట్టుబడికి చేసిన రుణం తీర్చుకొని దిగులు లేని జీవనం సాగిద్దాం అన్న దానిమ్మ రైతు కల దుమ్ముతో కలగా మిగులుతుంది. దానిమ్మ తోటలకు సమీపంలో తెల్ల కంకర ( రోడ్డు మెటీరియల్) క్వారీ ఉండడంతో వాటి నుండి వెలువడే తెల్లటి దుమ్ము, రవాణా సమయంలో లారీలు నుండి వెలువడే దుమ్ము దానిమ్మ చెట్లపై పడి దుమ్ముతో నిండి దిగుబడి తగ్గి దానిమ్మరైతులకు కష్టాల మొదలై మరింత నష్టాల్లో పోరుకుపోతున్నారు. వివరాల్లోకి వెళితే డి.హిరెహాళ్ మండలం మలపనగుడి గ్రామ సమీపంలో రైతులు మల్లికార్జున సొంతంగా ఐదు ఎకరాల్లో దానిమ్మ తోట సాగు చేయగ ఆయనతో పాటు మరో పది మంది రైతులు ఉపాధి హామీ పథకంలో దానిమ్మ పంటలను సాగు చేసి దానిమ్మ తోటల పెంపకం చేపట్టి ఎంతో ఆశతో పంటను కాపాడుకుంటు న్నారు. ఈ క్రమంలో దానిమ్మ తోటలను దుమ్ము కమ్ముకుంటుండడంతో పంట దిగుబడి బాగా తగ్గి నష్టాలు ఎదురవుతున్నాయని తాము పంటకు పెట్టిన పెట్టుబడి సైతం చేతికి అందే స్థితిలో లేదని బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. బాధ్యత రైతులు మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ ఎకరాకు 5 నుంచి 6 టన్నుల దాకా పంట దిగుబడి వచ్చేదని దానిమ్మ చెట్లపై పూర్తిగా దుమ్ము నిండడంతో 3 టన్నులకు దిగుబడి పడిపోయిందని దీంతో ఎకరాకు రూ. 9 లక్షల నుండి రూ.10 లక్షల దాక నష్టపోతున్నామని వాపోయారు. ఎకరాకు రూ. 3 నుండి రూ. 4 లక్షల దాకా పెట్టు బడి పెడుతున్నామని ఈ వంతున ఐదు ఎకరాలకు రూ.15 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు పెట్టుబడి వెచ్చిస్తున్నామని ప్రస్తుతం పెట్టుబడి కూడా చేతికందడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. పది మంది రైతులు 65 ఎకరాల్లో దాని మ్మ పంటను సాగు చేయడం జరిగిందని మొత్తం పంటపై దుమ్ము పేరుకుపోతుండడంతో ఈ వంతున ఒక్కో రైతు రూ. 20 లక్షలకు పైగ పంట నష్టపో యి తిరిగి నష్టాల్లో కూరుకు పోతున్నామని అధికారులు, ప్రజా ప్రతినిధులు తమను ఆదుకోవాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశారు. క్వారీ నుండి వెలబడే దుమ్ము దానిమ్మ చెట్లపై పడుతుండడంతో పూత సక్రమంగ పట్టడం లేదని దీంతో కాయ తక్కువ మోతాదులో కాస్తు ందని, కాయ దృఢత్వంతో పాటు, లావు( సైజు) తగ్గి కాయ పక్వానికి వచ్చిన తర్వాత పగుళ్లు ఏర్పడుతున్నాయని దీంతో ధర పూర్తిగా తగ్గిపోతోం దన్నారు. దీంతో దానిమ్మ పండ్లు ధర కేజీ రూ.185 నుండి డిమాండును బట్టి రూ.235లు వరకు మార్కెట్లో ధర పలుకుతోందని ధర ఉన్నప్ప టికీ దుమ్ము పడుతుండడంతో దిగుబడి తగ్గి నష్టపోతున్నామని బాధిత రైతులు తెలిపారు. దానిమ్మ చెట్లను దుమ్ము అమ్ముకుంటున్న విషయం స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తమకు న్యాయం జరగలేదని ఇప్పటికైనా అధికారులు తమ బాధలను గుర్తించి న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# ప్రజల మధ్య ఉండాలి.. నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలి

## టీడీపీ నేతలతో ఎమ్మెల్యే దగ్గుపాటి టెలికాన్ఫరెన్స్


దిశా నిర్దేశం చేస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

అనంతపురం క్రైమ్ జూలై 8 ప్రభాతవార్త

అనంతపురం నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నేతలంతా నిత్యం ప్రజల మధ్య ఉండాలని.. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను తప్పనిసరిగా చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన అనంతపురం అర్బన్ టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్, కోయూనిట్, బూత్ ఇన్ ఛార్జిలు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులతో ఈ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా ఎస్ఐఆర్ పై సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ పై బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 14వ తేది లోగా నిర్దేశించిన టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్‌లను వేగంగా సేకరించి బీఎల్ఓలకు అందజేయాలన్నారు. 2002 ఓటర్ లిస్టును పూర్తిగా వెరిఫై చేసి అర్హుల వివరాలను నిర్ధారించాలన్నారు. 12రకాల గుర్తింపు కార్డుల్లో ఏవైనా 2కార్డులను సమర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. దివ్యాంగులకు సదరం స్లాట్ బుకింగ్ ప్రక్రియపై అవగా హన కల్పించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో స్లాట్ బుక్ అయ్యేలా చేయాలన్నారు. ప్రతి నెల మొదటి బుధవారం యూనిట్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష జంపాలని.. స్థానిక సమస్య లకు పరిష్కారాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక రూ పొందించాలన్నారు. ప్రజల కు నిత్యం అందుబా టులో ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎస్ఐ ఆర్ నేపథ్యంలో ఓట్లు తొలగిస్తున్నారన్న దాంట్లో నిజం లేదన్నారు. ఇప్పటికే 18వేల ఎన్యూమరేషన్ ఫామ్‌లు అధికారులకు అందజే శారన్నారు. 14వ తేదిలోగా దీనిని పూర్తి చేస్తామన్నారు. అర్బన్‌లో కొంత వరకు సమస్య ఉంటుందన్నారు. ఇక్కడున్న వారికి గ్రామాల్లో కూడా ఓటు హక్కు ఉంటుందని.. అలాంటి వాటి విషయంలో అధికారులు అన్ని అంశాలను పరిశీలిస్తున్నారు. గతంలో వైసీపీ చేసిన విధంగా ఈ ప్రభుత్వం ఉండదన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే అన్నీ చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


విద్యార్థులకు విద్యా కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి తదితరులు

పుట్టపర్తి టౌన్, జూలై 08, ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తు బలోపేతమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. పుట్టపర్తిలోని ఎంజేపి పాఠశాలలో సర్వేపల్లి రాధా కృష్ణ విద్యామిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి 248 మంది విద్యార్థులకు విద్యా కిట్లు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డొక్కా సీతమ్మ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతోపాటు విద్యా మిత్ర ద్వారా విద్యార్థులకు విద్యాకిట్లు అందిస్తు న్నామని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారా యణ పుట్టపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, పుల్లప్ప, ఏంజిపి ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, తల్లిదండ్రులు తదితరు పాల్గొన్నారు.

# తీగ లాగారు... డొంక కదిలింది...! పైసల కోసం పైశాచికం

## - హంతకులను పట్టించిన అప్పడాలు ఇద్దరు మూగ, చెవిటి నిందితులు అరెస్ట్


హత్య కేసులో అరెస్టు చేసిన మూగ చెవిటి నిందితులు

అనంతపురం క్రైమ్ జూలై 8 ప్రభాతవార్త

పైసల కోసం పైశాచికంగా హత్య చేశారు. హంతకులిద్దరూ మూగ, చెవిటి కావడం గమనార్హం. తమకు సన్నిహితంగా వున్న ఓ వ్యక్తిపై పెట్రోల్ పోసి కిరాతకంగా హత మార్చారు. ఆధారాలు లేకుండా మాయం చేశారు. చివరకు అప్పడాల ప్యాకెట్ హంతకులను పట్టించింది. పోలీసులు చిన్న అప్పడాల ప్యాకెట్లు ఆధారంగా హత్య కేసును చాకచక్యంగా ఛేదించారు. దీంతో నిందితులు కటకటాల పాలయ్యారు. నిర్మానుష్య ప్రాంతంలో పెట్రోల్ పోసి తగులబెట్టిన ఓ గుర్తు తెలియని వ్యక్తి డెడ్ బాడీ క్లూస్ టీమ్‌కు కూడా సవాల్ విసిరిన క్రైమ్ సీన్.. అక్కడ దొరికిన ఒకే ఒక్క అప్పడాల ప్యాకెట్ట్ ఆధారంగా దర్యాప్తును తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల వరకు తీసుకెళ్లి కేసును రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు చేదించారు. నిందితులు ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడం ఈ కేసులో మరో సంచలనంగా మారింది. వివరాల మేరకు 23.06.2026 తేదీన డి. హిరేహాల్ మండ లం, పులకుర్తి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో ఓ గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది.

హంతకులు ఆ వ్యక్తిని దారుణంగా హత్య చేసి, ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు శవాన్ని పెట్రోల్ పోసి పూర్తిగా తగులబెట్టారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి. హిరేహాల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసును సవాల్‌గా తీసుకున్న ఎస్పీ జగదీష్ సూచనలతో డాగ్ స్క్వాడ్, వేలిముద్రల నిపుణులు, ఫోరెన్సిక్ బృం దాలు రంగంలోకి దిగాయి. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు నేరస్థలాన్ని పరిశీలించి కీలక సూచనలు చేశారు. రాయదుర్గం రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ నేతృత్వంలో హిరే హాల్, బొమ్మనహాల్, కనేకల్ ఎస్ఐలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. సగం కాలిన కన్నడ వార్తాపత్రిక, ఒక అప్పడాల ప్యాకెట్, కాలిన దుస్తుల అవ శేషాలు, జంధ్యం లభించాయి. వీటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. అప్ప డాల ప్యాకెట్ తో మృతుడి గుర్తింపు.. క్రైమ్ సీన్ వద్ద దొరికిన అప్పడాల ప్యా కెట్ తయారీ సంస్థ తమిళనాడులోని చెన్నైలో ఉన్నట్లు పోలీసులు కనుగొ న్నారు. ఆ సరుకు ఎక్కడెక్కడికి సరఫరా అవుతుందో ఆరా తీశారు. ఆ సమా చారంతో కర్ణాటకలోని బళ్లారి డిస్ట్రిబ్యూ టర్లను విచారించారు. బళ్లారి పట్టణ ంలో అప్పడాలు విక్రయించే ఓ మూగ, చెవిటి వ్యక్తి గురురాజు రావు కొన్ని రోజులుగా కనిపించడం లేదని తెలిసింది. గురురాజు రావు కుటుంబ సభ్యులను సంప్రదించి, సంఘటనా స్థలంలో దొరికిన ఆనవాళ్లతో మృతుడు గురురాజు రావు అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. గురురాజు రావు మరణించిన తర్వాత కూడా అతని ఏటీఎం కార్డు ద్వారా బళ్లారిలోని వివిధ ఏటీఎంలలో నగదు డ్రా అయినట్లు పోలీసులు గుర్తించారు. ఏటీఎంల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిం చగా.. నగదు డ్రా చేసిన వ్యక్తి శారీరక కదలికలు, సైగల ఆధా రంగా అతడు బళ్లారి రూరల్ సంజీవరాయణకోట గ్రామానికి చెందిన బసవరాజుగా గుర్తించారు. టెక్నికల్ టీమ్, కాల్ డేటా విశ్లేషణతో ఈ నేరంలో మించే రి గ్రామానికి చెందిన కొట్రేష్ ప్రమేయం కూడా ఉన్నట్లు తేలి ంది.

**నిందితుల వివరాలు : బసవరాజు సంజీవరాయణకోట గ్రామం, బళ్లారి జిల్లా, కర్ణాటక. (మూగచెవిటి వ్యక్తి)**

కొట్రేష్ మించేరి గ్రామం, బళ్లారి జిల్లా, కర్ణాటక. (మూగచెవిటి వ్యక్తి) బుధవారం డి. హిరేహాల్ మండలం ఓబులాపురం క్రాస్ వద్ద రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ బృందం నిందితులిద్దరినీ అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడంతో, సైగలు తెలిసిన స్పెషల్ ఎక్స్‌పర్ట్స్ సాయంతో వారి శైలిలోనే విచారించి నిజాన్ని రాబట్టారు. గురురాజు రావు అప్పడాల వ్యాపారం, పూజారి వృత్తి ద్వారా బాగా డబ్బు సంపాదిస్తున్నాడని, ఆ డబ్బు దోచుకోవడానికే ఈ కుట్ర పన్నామని నిందితులు అంగీకరించారు. గత నెల 22న గురురాజు రావును నమ్మించి టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై నేమకల్ రోడ్డు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ మద్యం తాగించి, మత్తులోకి వెళ్లాక కళ్లలో కారంపొడి చల్లి, తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. ఆపై శవాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టి, అతని బైక్, మొబైల్, ఏటీఎం కార్డుతో పరారయ్యారు.

**మృతుడికి చెందిన టీవీఎస్ ఎక్స్‌ఎల్ బైక్**

మృతుడి ఏటీఎం కార్డు, సెల్‌ఫోన్, మృతుడు అమ్మకానికి తెచ్చుకున్న అప్పడాల మూటను స్వాధీనం చేసుకున్నారు.

ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యాలు లేని ఈ ఆనవాళ్లు లేని కేసును శాస్త్రీయ దర్యాప్తు, ఫోరెన్సిక్ నివేదికలు, సీసీటీవీ విశ్లేషణల ద్వారా విజయవంతంగా ఛేదించిన దర్యాప్తు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

సమర్థవంతంగా పర్యవేక్షించిన కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీ రవిబాబును, దర్యాప్తు అధికారి రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణను, ప్రత్యేక బృందాల నాయకులైన హిరేహాల్ ఎస్ఐ గురుప్రసాద్, బొమ్మనహాల్ ఎస్ఐ శ్రీ నభీ రసూల్, కనేకల్ ఎస్ఐ శ్రీ నాగ మధులను, ఐటీ కోర్ ఫోరెన్సిక్ సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో.. భార్య గొంతు కోసి హత్య చేసిన భర్త

## - కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన


హత్యకు గురైన సునీత

కదిరి, జులై 8 ప్రభాతవార్త

భార్యకు అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో కత్తితో గొంతు కోసి భర్త హత్య చేసిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఏరియా ప్రభుత్వాసుపత్రిలో బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముదిగుబ్బ మండలం ముద్దన్నగారిపల్లి గ్రామానికి చెందిన సునీత (35), అదే మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన గంగరాజుతో 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి 10, 8 సంవత్సరాలు వయస్సుగల ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలో ధర్మవరంలో చేనేత పని చేసుకుంటూ జీవనం సాగించిన దంపతులు రెండేళ్ల క్రితం ఉపాధిజ పనులకై కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు వెళ్లారు. అక్కడ భర్త గంగరాజు సిమెంట్ పనులు చేస్తుండగా సునీత గార్మెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తూ వారి జీవితం సాఫీగా సాగేది. ఇద్దరు కుమారులు ముద్దన్నగారిపల్లిలోని అమ్మమ్మ శ్యాలమ్మ వద్ద ఉంటూ చదువుకు ంటున్నారు. దంపతుల మధ్య గత కొంత కాలంగా కుటుంబ కలహాలు, విబేదాలు సాగుతుండటంతో భార్యకు అక్రమ సంబంధం ఉందన్న అనుమాని స్తూ గంగరాజు తరచూ వేదింపులకు గురి చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడై ందన్నారు. ఈ నెల 7న సునీత పుట్టి నింటిలో ఉండగా భార్య భర్తల మధ్య జరిగిన గొడవతో సునీత గాయపడింది. చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు రాత్రి మహి ళా వార్డులో సునీత తన తల్లి శ్యామలమ్మ, సోదరి అనుషలతో కలిసి ఉండగా గంగరాజు అక్కడికి వచ్చి ఆమెకు ఇబ్బంది పెట్టాడని, దీంతో గంగరాజు బయటికి వెళ్లాలని సునీత హెచ్చరించింది. తెల్లవారు జామున మహి ళా వార్డు నుంచి ఎమర్జెన్సీ వార్డు వైపు వస్తున్న సమయంలో మధ్యలో ఎవరూ లేని ప్రదేశంలో తన వద్ద దాచుకున్న చిన్న కత్తితో గంగరాజు తన భార్య గొంతు కోసి హత్య చేసి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన భార్య సునీత అక్కడికక్కడే మృతి చెందింది. భార్యపై అనుమానమే ఇంతటి ఘటనకు కారణమని తమ విచారణలో వెల్లడైనట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు.

# రిటైర్డ్ హోంగార్డుకు ఆర్థిక సాయం అందించిన ఎస్పీ


రిటైర్డ్ హోంగార్డుకు ఎస్పీ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ జూలై 8 ప్రభాతవార్త

హోంగార్డుగా సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు పి.విశ్వనాథ్ కు జిల్లా ఎస్పీ జగదీష్ ఆర్థిక సాయం అందించారు. సాటి హోంగార్డులు అండగా నిలిచారు. తోటి ఉద్యోగి పట్ల జిల్లాలోని హోంగార్డులందరూ కలిసి సేకరించిన రూ. 4,92,740/ మొత్తాన్ని చెక్కు రూపంలో బుధవారం జిల్లా ఎస్పీజగదీష్ చేతుల మీదుగా పి.విశ్వనాథ్ కు చెక్కు రూపంలో అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు ఎంతో కీలకమైనవన్నారు. విధి నిర్వహణలోనే కాకుండా, తోటి ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు వారందరూ కలిసికట్టుగా స్పందించి ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ నిధులు విశ్వనాథ్ కుటుంబ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. హోంగార్డుల మధ్య ఉన్న ఈ ఐక్యత, సేవాభావం అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇన్చార్జి ఆర్ ఎస్ ఐ జాఫర్, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, సహచర హోంగార్డులు పాల్గొన్నారు.

# పెన్నహోబిళం ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయంలో చోరీ..!



ఆలయ ఈవో సాకే రమేష్‌బాబుతో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

( మొదటి పేజీ తరువాయి ) సంచలనం రేకెత్తించింది. ఆలయ అధికారులు మాత్రం అమ్మవారికి సంబంధించిన నగలు మొత్తం భద్రత దృష్ట్యా బ్యాంకు లాకర్‌లో ఉన్నాయని గిల్టు నగలను అలంకరించి పూజలు చేయిస్తున్నామని చెబుతున్నారు. అయితే అమ్మవారికి అలంకరించిన కొన్ని బంగారు నగలు, తాళిబొట్టు ఉన్నా దొంగలు ఎత్తుకెళ్లలేదని చెబుతుండటం విశేషం. ఆలయంలోని హుండీను కూడా ఇటీవలే తెరిచి లెక్కించడం జరిగింది కనుక అందులో ఐదారు వందల రూపాయలకు మించి నగదు ఉండ దని అంటున్నారు.

దొంగలు తెలివిగా తమ ఆనవాళ్లు ఎవరూ గుర్తించకుండా ఆలయంలో లోపల, బయట ఉన్న సీసీ కెమెరాలు, డీవీఆర్, మానిటర్‌ను సైతం ధ్వంసంచేసి ఎత్తుకెళ్లడం విశేషంగా చెప్పాలి. కాగా ఆలయానికి గార్డు ఉన్న వ్యక్తి నిన్నటి రోజు విధులకు రాలేదని తెలుస్తోంది. అయితే చోరీ ఘటనపై స్థానికులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రసిద్ధ ఆలయంలో ఇంత సులువుగా దొంగలు చొరబడి చోరీకు పాల్పడటం ఏంటని వాపోతున్నారు. ఆలయాలకు భద్రత, నిఘా పెంచాలని కోరుతున్నారు.